**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.08-2018.**

# <u>మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి కొట్టిన కేసులో ముగ్గురు నిందితులకు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.209/2006, సెక్షన్ 509, 323 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ నున్న గ్రామానికి చెందిన 1) మాదు శివరామయ్య(36), 2) మాదు గంగ రాజు(56), 3) మాదు నాగేశ్వర రావు(59)లకు ది.02.08.2018న 2వ అడిషినల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు (ఎ-1)కు రూ.6,000/-లు, (ఎ-2)కు రూ.1,000/-లు, (ఎ-3)కు రూ.1,000/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, నున్న గౌడ బజార్‌కు చెందిన కొండేటి తిరుపతమ్మ(47) తన కుమార్తె నున్న కాన్వెంట్‌లో 9వ తరగతి చదువు తుండగా పై నిందితులలో మొదటి నిందితుడు మాదు శివరామయ్య ది.23.06.2006వ తేది తిరుపతమ్మ తన కూతురు స్కూలుకు వెళ్ళుతున్న సమయంలో దారి కాచి తన కుమార్తె పట్ల అసభ్యంగా ప్రవర్తించి ప్రేమిస్తున్నానని చెప్పగా, ఆ విషయాన్ని తన అత్త గారు వెళ్ళి వారిని అడుగగా పై నిందితులు ముగ్గురు తిరుపతమ్మ పైన మరియు తన అత్త గారిపైన దౌర్జన్యం చేసి చేతులతో కొట్టి కాళ్ళతో తన్నినారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ ఆర్.మౌసెస్ గారు కేసు నమోదు చేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ నున్న గ్రామానికి చెందిన 1) మాదు శివరామయ్య(36), 2) మాదు గంగ రాజు(56), 3) మాదు నాగేశ్వర రావు(59)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఏడుగురు సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 2వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.02.08.2018న నిందితులకు (ఎ-1)కు రూ.6,000/-లు, (ఎ-2)కు రూ.1,000/-లు, (ఎ-3)కు రూ.1,000/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---